గోలకొండ పత్రిక

3516

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No N 45 — హైదరాబాదు—దక్కన్ — REGISTERED No M 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర శ్రావణ శు॥ ౫ బుధవారము (3 ఆగస్టు ౧౯౨౭) { సంచిక ౯౭

వలసబోయిన ఆంధ్రులు

—

బొంబాయి ఆంధ్రులు

(మద్దూరి అన్నపూర్ణయ్య కార్యదర్శి, ఆంధ్రమహాసభా స్థాయిసంఘము)

ఆంధ్రమహా సభ స్థాయిసంఘమువారీసంవత్సరము ఆంధ్రోద్యమ ప్రచారమునకై కొంత కృషిసలుపుచున్నారని వ్రాయుటకు సంతసించుచున్నాను. స్థాయిసంఘాధ్యక్షులగు శ్రీ రాజా వెంకటాద్రి అప్పారావు బహద్దరు ఉయ్యూరు జమీందారుగారు సదరు ప్రచారముకొరకై రు 800 లు విరాళమునొసంగ దయతో నంగీకరించి ఒక ప్రచారకుని నియమించుట యేగాక కార్యదర్శి ప్రయాణములకు కూడ తగినసౌకర్యముల నొనర్చిరి. ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకును, వలసబోయిన ఆంధ్రులయందు ఆంధ్రవ్యక్తిత్వమును స్థిరపరచుటకును స్థాయిసంఘమువారు శ్రీ ఉయ్యూరు రాజాగారి నాయకత్వమున గట్టి ప్రయత్నముల గావించుచున్నారు. ఈ యుద్దేశముతో నేను యీనడుమ పూనా బొంబాయి నాగపురం ప్రాంతములలో సుమారిరువది దినములు గడిపి అచ్చట ఆంధ్రసోదరుల స్థితిగతుల విచారించి ఆంధ్రోద్యమప్రచారమును సాగించివచ్చితిని. నాసంచార అనుభవముల ఆంధ్రలోకమునకు వెల్లడిచేయుట ధర్మమని తలంచి కొన్ని విషయములను వ్రాయుచున్నాను.

బొంబాయి ఆంధ్రులు

బొంబాయి నగరమున సుమారు 70 వేలమంది ఆంధ్రులుగలరు. వీరు 17 వ శతాబ్దమున అనగా సుమారు రెండువందల సంవత్సరముల క్రిందట వలసవచ్చి బొంబాయి కేగినట్లు డాక్టరు ఫ్రైయరు Frier అను చరిత్రకారుడు వ్రాయుచున్నాడు. ఇటీవల ఉద్యోగముల కొరకై ఆంధ్రులనేకులు క్రొత్తగా వలసవచ్చినవారు [illegible] కామాటీపురమున [illegible] నున్నారు. [illegible] కామాటీలు అనగా [illegible] [illegible]

వీరు 1757 సం॥న సైన్యములో చేరి తమ శౌర్య ప్రతాపముల కనబరచినటుల యస్ యమ్ ఎడ్వర్డ్సు అను నొక ఆంగ్ల గ్రంథకర్త "బొంబాయి విజృంభణము" అను తమగ్రంథమున వ్యక్తీకరించిరి.

శిల్పులు సౌధనిర్మాతలు

ఆంధ్రులు చిరకాలమునుండి శిల్పకళయందత్యంత ప్రాముఖ్యతను వహించియున్న సంగతి లోకవిదితము. బొంబాయి నగరమున వైభవోన్నతులతో తులతూగుచున్న దివ్యసౌధములను సుందరమందిరములను చాలవరకు ఆంధ్రులే నిర్మించిరని చెప్పిన నమ్ముటయే దుర్లభము. కాని బొంబాయి నగరనిర్మాతలు ఆంధ్రులేయనుట నిశ్చయము. 1880 సం॥ముననే 80 వేల రూప్యములతో మహాలక్ష్మిలో (బొంబాయిలో నొక భాగము) ధక్లేశ్వర్ అను నొక దేవాలయము సాక్షి దాదాజీ అను నొక ఆంధ్రునిచే కట్టింపబడెనని విన్నంతనే ఏ ఆంధ్రుని హృదయము ఉప్పొంగదు? 1862 సం॥న యాకాజీలింగూ అల్కాజీ అను నొక ఆంధ్రుడు కామాటీపురములో నొక దేవాలయమును నిర్మించెను. ఒక్కొక్కరిగా పేర్కొన్న యెడల యీలిస్టుకు అంతముండదు. బొంబాయి హైకోర్టు కార్యాలయ భవనము, బ్యాంకు అఫ్ ఇండియా ప్రతిష్ఠాభవనము, రాజాబాయి క్లాక్ టవర్ వేనవేల అందముగను, శోభాయమానముగను ప్రకాశించు సౌధములన్నియు దాదాపు ఆంధ్రుల శిల్పచాతుర్య ప్రదర్శనములే. [illegible] ఆంధ్రులు [illegible] ఆంధ్రులు.

ప్రజాహిత జీవితము

కేవలము కంట్రాక్టరులుగను శిల్పకారులుగను ధనసార్జనమున మాత్రమే కాలమును వినియోగించుటతో తృప్తినొందక ప్రజాహిత జీవితములో కూడ ఆంధ్రులగ్రస్థానమును వహించుచున్నారని వ్రాయుటకు చాల సంతసించుచున్నాను. బొంబాయిలో నున్న మహారాష్ట్రులు, గుజరాతీలు, పార్శీలు, ముస్లిములు [illegible] ప్రజాహితజీవితమున [illegible] బొంబాయి కార్పొరేషనులో ప్రస్తుతము [illegible] ఆంధ్రసభ్యులున్నారు. [illegible] యస్. యస్.

గాంగ్లాగారొక సభ్యులుగ నుండిరి. ప్రస్తుతము కాయజీ లక్ష్మణ శీలము గారును, శంకరకృష్ణ పుట్టాలగారును రావుసాహెబు మానాజీ రాజూజీ గారును కార్పొరేషనులో సభ్యులు. మొదటి యిద్దరును కాంగ్రెసు మ్యునిసిపలు పార్టీలో సభ్యులుకూడాను. వీరి కృషివలన కామాటీపురం ప్రైమరీ స్కూళ్లలో తెలుగుభాషను కూడ నేర్పుచున్నారు. "కామాటీపురం" అను పేరును "ఆంధ్రపురం" అనునట్లుగ మార్పించుటకు వీరు ప్రయత్నించుచున్నారు.

సంఘనిర్మాణము

బొంబాయి నగరమున ఆంధ్రసంఘము, తెలుగు మహాజనసంఘమని రెండు సంఘములుగలవు. మొదటి సంఘమునకు శ్రీ గంటి లక్ష్మి నరసింహం పంతులుగారు అధ్యక్షులు. వీరు పోర్టుట్రస్టు ఇంజనీరుగా నుండి నెలకు 1800 రు॥ల వేతనమును గైకొనుచున్నారు. శంకరి శాయన్న పర్లాగారును, గుంటూర్ గారును, రాజమహేంద్రవరవాస్తవ్యులగు మద్దూరి శ్రీరామశాస్త్రిగారును కార్యదర్శులు. యస్. సి. వరవి ఆచార్య బి. యె. యల్. యల్. బి. గారున్ను, చావలి సుబ్రహ్మణ్య శాస్త్రిగారున్ను కార్యనిర్వాహక వర్గమున సభ్యులు. వీరందరును చేరి బొంబాయి ఆంధ్రుల అభివృద్ధికొరకు విశేషముగ పాటుపడుచున్నారు. ఆంధ్ర దేశమునకు చెందిన నాయకులను ఆహ్వానించి సభల జరిపి అచ్చటి ఆంధ్రులయందు ఆంధ్ర వ్యక్తిత్వము స్థిర పరచుటకు ప్రయత్నించుచున్నారు. ఈ సంఘమునకును, మొదలు తెలుగు ప్రజలకు [illegible] శ్రీ శంకరరాయన్న పర్లాగారు ఆర్నెల్ల నుండి [illegible] శాంత స్వభావులు, ఉదార చరితులు దాన శీలురు. ఆంధ్ర శబ్దము వినగనే వారిదేహము పులకాంకితమై హృదయము ఉత్సాహపూరితమగును. వీరు విశేషధనమును వెచ్చించుచు [illegible] ప్రయాసల కోర్చుచు రెండేండ్లనుండి "తెలుగు సమాచార్" అను మాస పత్రికను ఆంగ్లము మరాటీ తెలుగు భాషలలో ప్రకటించుచున్నారు. అంతియగాక గత రెండేండ్లను సంవత్సర పంచికల ప్రకటించి వివిధ రాష్ట్రముల నున్న ఆంధ్రుల జీవనములు కన్నులకు గట్టినటు [illegible] ఆంధ్ర ప్రముఖుల [illegible]

లు, ఆంధ్ర ప్రతిభను ప్రకటించు వ్యాసములు [illegible] కల నలంకరించుచు పాఠకుల కౌతూహలమును గొల్పు చున్నవి. ఈ పత్రికా ప్రచురణకర్తగు శ్రీ మాన్ వి. నరసింహా చార్యులుగారు ప్రశంసార్హమైన సేవ [illegible] చేయుచున్నారని వినుట కెంతయు సంతసించు [illegible]

తెలుగు మహాసభా సమావేశము

[illegible] మహాజన సంఘము [illegible] రాష్ట్ర సాహిత్య మహాసభ [illegible] విలరాగారును, వి. కే. ప్రద్యుమ్నల గారును [illegible] ప్రవేశ కాంగ్రెసు కార్యదర్శులు. వీరికి నెల్లూరు ప్రద్యుమ్న సోదరులు ప్రధానులు. [illegible] బొంబాయి పురములోని ఆంధ్రులు [illegible] తెలుగు [illegible] జాతీయోద్యమములో [illegible] చూపుచున్నారు. [illegible] గారు [illegible] దేశభక్తులు. [illegible] సోదరులు గాఢముగ కాంగ్రెసు అభిమానులు. [illegible] మాన్యముగ ఒక వ్యాయామ మందిరమును [illegible] విద్యుపబడి పనిచేయుచున్నది. వ్యాయామమునందు ఆంధ్ర యువకులు [illegible] తగిన అభివృద్ధిని చూపుచున్నారు. [illegible] నెల ౧౫, ౧౬, ౧౭, తేదీలలో బొంబాయిలో అఖిల భారత కాంగ్రెసు సంఘ సమావేశము జరిగినప్పుడు కాంగ్రెసు గృహమున నొక వ్యాయామ [illegible] కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీమాన్ శ్రీనివాసయ్యంగారిచే బహుమానము [illegible] గావింపబడెను. ఆ సమయమున జరిగిన [illegible] ప్రదర్శనములో [illegible] రామ యను నొక [illegible] ఆంధ్రుని పేర్లు [illegible]

ఎంతో అప్పటి ఆంధ్ర ప్రతినిధుల మనోల్లాసము చెప్ప వలసినదా.

తెలుగుమహాసభ, తెలుగుసభ, తెలుగు [illegible] పాఠశాల

[illegible] బొంబాయి [illegible] ఆంధ్రులు తెలుగుమహా [illegible] స్థాపించి [illegible] స్థాపించి [illegible] చున్నారు. ఆ [illegible] సుమారు ౨౧౦ కేల రూప్యములు విలువగలిగి [illegible] మహాల [illegible] గ్రంథములును, ఇంగ్లీషు గ్రంథములును [illegible] గృహములందు తెలుగున [illegible] తెలుగు [illegible] చదువు [illegible] తెలుగు పుస్తకములను తెలుగు వార్తాపత్రికలను గ్రంథాల యమున జేర్చుటకు కోరుచున్నాము. సుమారు ౬౦ వేల [illegible] తెలుగుసభయను నొక ప్రస్తుత రూపమున [illegible] తెలుగు విద్యార్థుల విద్యకొరకై వినియోగింపబ డుచున్నది. వీరిచే తెలుగు బాలికా పాఠశాలయొకటి నడుప బడుచుండుటచే తెలుగుభాష వీరియందు నశించ [illegible] ఏలనన, స్త్రీలే భాషాప్రచారకు [illegible] స్త్రీలు మాతృభాషను [illegible] ఉద్యోగాలతో [illegible] ఆ బాలికా పాఠశాలను గూర్చి తెలిసికొనిన [illegible] సంతసమైనది

[illegible] సభలు

నే [illegible] దినములలో [illegible] ఆంధ్ర సభ లు జరిగినవి. మొదటిసభ (౧౫—౫—౨౭)లో నె నును, ఆంధ్రసోదర సంఘసభ్యులగు శ్రీ [illegible] బహదూర్, [illegible] గారును, ఆంధ్ర ప్రముఖులగు శ్రీ డాక్టరు పట్టాభి సీతారామయ్య, [illegible] నాయుడుగారును ఉపన్యసించితిమి. రెండవ సభలో 23—6—27 నేను, శ్రీ [illegible] బహదూర్ గారును, బొంబాయిలో సుప్రసిద్ధ ఆంధ్ర చిత్రకారులగు శ్రీ [illegible] నాగేశ్వరరావు గారును ఉపన్యసించితిమి. ఆంధ్రభాషను [illegible] నేర్చుకొనవలెనని శ్రీ [illegible] గారు [illegible] అనంతపురములో జరుగనున్న [illegible] ఆంధ్ర [illegible] నాటి సాహిత్యనిరూపించిరి. అప్పటి ఆంధ్ర ప్రముఖులు కొందరు తెలుగులోనే ఉపన్యసించిరి. వారు తెలుగు [illegible] సంకరము [illegible] మాతృభాషయందే [illegible] చూపిన ఉత్సాహము ప్రశంసనీయము.

[illegible] చిరకాలము క్రిందట వలస బోయి వివిధ మతజాతులలో నుండిన బొంబాయి నగరమున తమ వ్యక్తిత్వమును నిల్పుకొనుచు, తమ ఆంధ్రత్వమును నిజమైన ప్రపంచమున [illegible] ఆంధ్రభాషాపరిచయమున [illegible] తమ బాలబాలికలకు తెలుగుభాషను నేర్పుట [illegible] ప్రయత్నములు, 'మేము ఆంధ్రులము, ఆంధ్రులము' అని గర్వించుచు బొంబాయి ప్రజాజీవితమున ప్రాముఖ్యస్థానము వహించుచు ఆదూరదేశమున ఆంధ్రమాత ప్రతిభ నినుమడింప జేయుచున్న ఆంధ్రసోదరుల [illegible] భాగ్యము నాకు కల్గెగదా యని ఆనందించు చున్నాను.

(సశేషము)

భారతీయ స్త్రీ ధర్మములు

అనుముల వేంకట సుబ్రహ్మణ్య శర్మగారు

(౨౨వ సంచిక తరువాయి)

బాలికా పాఠశాలలయందు వేషములు నేర్పి కుట్టుపని నేర్పుట యంతె గొప్ప శ్రేష్ఠమైనపని యనుకొనుట గానరాదు. బాలికా విద్యకు ముఖ్యస్థానము భారత కావ్యములవంటి స్వభాషా గ్రంథములను చక్కగా చదివి నిర్దుష్టముగా వ్రాయించు కొనగల పాండిత్యముతో సమాప్తమైన బాలలను వారికున్న యల్పావకాశమునకు వ్యర్థపఱుపరయ్యు, వారి కత్యావశ్యకమైన పాతివ్రత్య నియమముల నపరిచితములు సేయక యే తలిదండ్రులీ విషయమున శ్రద్ధాళువులై విద్యాభ్యాసము చేయింపవలయును. ఈసాధారణ జ్ఞానమే బుద్ధిమతియైన కుటుంబినికి తరువాత సుచితాభివృద్ధినంది సౌఖ్యదాయకము కాగలదు.

ఈ విషయమున తరువాత నామెకు భర్తయు నుపాధ్యాయ స్థానమున నుండి సహాయము చేయవచ్చును. అయినను

శ్లో॥ వైవాహికోవిధిః స్త్రీణాం సంస్కారో వైదికస్మృతః
పతిసేవా గురౌవాసో గృహార్థోగ్ని పరిక్రియా

అ॥ వివాహవిధి యొక్కటియే స్త్రీలకు మంత్రయుక్తమైన సంస్కారము. తరువాత నామెకు భర్తృశుశ్రూషయే గురుకులవాసము. గృహకార్య నిర్వహణమే యగ్న్యుపాసనము. అను మనువచన మన్యథాకరింప వగినది కాదు.

వివాహ స్వాతంత్ర్యము

మనువు శ్లో॥ ఉత్కృష్టాయాభిరూపాయ వరాయ సదృశాయచ
అప్రాప్తామపితాంతస్మై కన్యాం దద్యాద్యథావిధి

అ॥ కులాచారాదులయందు యోగ్యుడును, సుందరాకారుడును (అభిరూపశబ్దము విద్వాంసుని) సవర్ణుడునైన వరుడు దొరకినప్పుడు, కన్యకు బాల్యమునందు యుక్తము పెండ్లిచేయవచ్చును గాని,

శ్లో॥ కామమామరణాత్తిష్ఠే గృహేకన్యర్తుమత్యపి
నచైవైనాం ప్రయచ్ఛేత్తు గుణహీనాయ కర్హిచిత్

ఆమె ఋతుమతి యగునని తొందరపడి గుణహీనునకు కెప్పుడు నియ్యకూడదు. గుణహీనునకు భార్య యగుటకంటె బ్రతికినంత కాలము బ్రహ్మచారిణియై యుండినను దోషము లేదు.

శ్లో॥ త్రీణివర్షాణ్యుదీక్షేత కుమార్యృతుమతీసతీ
ఊర్ధ్వంతు కాలాదేతస్మాద్విందేత సదృశంపతిం

తాను రజస్వలయైన పిమ్మట మూడు సంవత్సరముల వఱకును తండ్రియాజ్ఞకు నిరీక్షింపవలెను. కాని అప్పటికి నతడు పెండ్లి చేయనిచో నామె స్వతంత్రించి తనకుదగిన వరుని వరింపవచ్చును.

శ్లో॥ అదీయమానా భర్తారమధిగచ్ఛేద్యదిస్వయం
నైనః కించిదవాప్నోతి నచయం సాధిగచ్ఛతి

ఇట్లు తండ్రిచే నీయబడక తాను స్వయముగనే పతింవరయైన కన్యగాని యామెను పెండ్లాడు వరుడుగాని యొంతమాత్రము ను పాపము పొందరు.

శ్లో॥ అలంకార్యం నాదదీత పిత్ర్యం కన్యాస్వయంవరా
[illegible]
[illegible]

నహిస్వామ్యం భవతి తామే దృష్టానాం ప్రతిరోధనాత్

ఇట్టియెడ స్వయంవృత భర్తృక యగు కన్య తలిదండ్రుల చేతగాని యన్నలచేతగాని యాభరణాదులు గ్రహింపరాదు. అట్లు గ్రహించుట దొంగతనముతో సమానము.

దానిని పెండ్లాడు వరుడు సయితము నామె తండ్రికి శుల్కమీయ గూడదు. ఋతుప్రతిరోధ దోషమువలన నతడు (తండ్రి) పితృత్వ సాధారణమగు స్వామ్యమును గోల్పోయినట్లాయెను.

సారాంశమేమన త్రింశత్ కన్యాం ద్వాదశ వార్షికీం అని ౧౨ సంవత్సరముల కన్య వివాహయోగ్య యను విషయమును ముందు చెప్పబోవుచున్నాము. కావున నిప్పుడు యోగ్యవర లాభమునుబట్టి వివాహకాలమును నిరూపించు మన్నాడు. అదియెట్లన యోగ్యుడగు వరుడు సంప్రాప్తించినపుడు కన్య యష్టవర్షాది స్వల్పవయస్కయైనను వివాహము చేయనచ్చు. అట్టి వరుడు దొరకని యెడ నామె రజస్వలయయినను గూడ తొందరపడి యయోగ్యుడైన వానికీయగూడదు. ఇట్టియెడ యోగ్య వరాన్వేషణమునకు రజోదర్శనానంతరము మూడేండ్ల వఱకు గడువీయబడినది. ఒకవేళ దండ్రియే యవివేకము వలనగాని ఋతియే కారణమునగాని యోగ్యవరలాభము కలిగినను నతనికీయక మూడేండ్లలో పల వివాహము చేయనేని నామె స్వయముగాగని కిష్టుడైన సవర్ణ యోగ్య వరుని వరించి కొనవచ్చును. అట్టియెడ నామె నాక్షేపించుటకు గాని తాను కన్యాదాన ఫలితము ననుభవించుటకు గాని యా తండ్రి యర్హుండుగాడు.

అష్టవిధ వివాహములు

శ్లో॥ చతుర్ణామపివర్ణానాం ప్రేత్యచేహ హితాహితాన్
అష్టావిమాన్ సమాసేన స్త్రీవివాహాన్ నిబోధత

౧ బ్రాహ్మవివాహము — విద్యాశీలములు గలవరుని స్వయముగా నాహ్వానించి కన్యకు సత్కారముచేసి తగినట్లుగా తమలోనొసంగి మంత్రయుక్తముగ జేయు కన్యాదానము బ్రాహ్మమనబడును.

౨ దైవవివాహము — ప్రవృత్తయజ్ఞుడైన యజమాని తత్కర్మ ప్రవర్తకుడగు ఋత్విక్కునకు నలంకారవతియైన తనకూతునిచ్చుట దైవవివాహము.

౩ ఆర్షవివాహము — వరునివలన నొక్క ఆవును నొక యెద్దునుగాని, రెండావులను రెండెద్దులనుగాని తీసుకొని మంత్రయుక్తముగా వరునికి కూతునిచ్చి పెండ్లిచేయుట ఆర్షవివాహము.

౪ ప్రాజాపత్యము — వరునిశ్చయముచేసి కన్య నలంకరించి యతనికడ గూర్చుండబెట్టి మీరిద్దరును కలిసి ధర్మ (గృహస్థ ధర్మ)మును నాచరింపుడని చెప్పి వారికి విధివిహితముగా జేయు పెండ్లి ప్రాజాపత్యము.

౫ అసురవివాహము — కన్యతలిదండ్రులకును నామెకును యథాశక్తి ద్రవ్యమిచ్చి వారి సమ్మతితో పెండ్లాడుట అసురమనబడును. (సశేషము)

చాత్తాద శ్రీ వైష్ణవ మహా జనసభ హైదరాబాదు

శ్రావణ శు॥ పౌర్ణమి శుక్రవారము పగలు మధ్యాహ్నము (౧) గంటకు, మఱ్ఱిగూడ దారిలో నున్న నౌక విశాలమైన శృంగార భవనమునందు ఈ సభ శ్రీమాన్ కేశవ పట్నాయక పరాంకుశ మనవాళ జీయ్యంగారి యధ్యక్షతక్రింద సమావేశమయ్యెను

ప్రథమమున శ్రీమాన్ తి రంగయ్యగారు, మత సంప్రదాయ ప్రార్థన మొనర్చిరి. శ్రీమాన్ పెద్దమండడి వేంకటకృష్ణ దాసుగారు, కొన్ని పద్యము లచే, స్వాగతోపన్యాసము నిచ్చి సభను రంజింప జేసిరి. వీరు చాత్తాద మతోత్పత్తిని గూర్చి ఈ మత ము శ్రీ రామానుజుల వారికి పూర్వమే యుండెనని యు, వీరు పూర్వము ద్విజులనియు, సర్వోత్కృష్టు లనియు, శ్రుతి స్మృతుల ప్రమాణములను చూపి నుపన్య సించిరి. ఇదే విషయమును గూర్చి తి రంగయ్యగారు ఉపన్యాసము జేసిరి. శ్రీ వైష్ణవులన్న చాత్తాదులే యని యు, రామానుజుల కాలమున ఇట్టి చాత్తాద నిషేధములు అగుటకు కుతూహలులే యుండిరనియు, పూర్వము వీరు ద్విజులనియు శాస్త్ర దృష్టాంతరములను జూపిరి ప్రస్తుత మీమతము అపూర్వ మగుటకు మనలోనున్న దురాచారములే కారణము లనియు, వానినిత్యజించు వరకు మతోన్నతికి వీలు లేదనియు నొక్కి వక్కాణించిరి. కణితుల వెంకటకృష్ణయ్యగారు మత శాస్త్ర ప్రమాణములను చూపుచు వీరు సర్వతత్త్వజ్ఞులగు శ్రీ వైష్ణవులనియు ఆదిని వీరు ద్విజులనియు ప్రపన్న పరులనియు, సర్వ పూజ్యులనియు నుపన్యసించిరి తి రంగయ్యగారు మిక్కిలి ప్రాముఖ్యమైన అంశము ల ప్రవిజ వేదానుశాసనము చూపచు సభికుల మనంబులను రంజింపజేసిరి. సు వెంకట స్వామి గారు ఆచార విషయములను గూర్చి ఉపమానముల తోడ ముఖ్యాచారములను బోధించుచు పొందికైన రంగనాథుని గూర్చి కొన్ని చారిత్రక యంశము లను ప్రకటించుటకు సభికులు సంతసించిరి. శ్రీమాన్ అయ్య దే స్వామిగారు మత నియమములను చూపుచు స్వమతోపదేశము ముఖ్యమనియు స్వమతాచార మును చెప్పు నొక యాంధ్ర గ్రంథమును రచించిన మతోను వర్తనకు వీలు పడుననియు నుపన్యసించిరి. ఆ తక్కయ్యగారు స్త్రీలకు చేతి పనులను నేర్పు విష యములను గూర్చి నుపన్యసించుచు గృహ విద్యక విషయములు కెల్లను వివేకిక రించిరి. వాని యాచరణకు తగు సులభోపాయములను చక్కగా బోధించిరి. శ్రీమాన్ మనవాళ జీయ్యంగారు తమ అధ్యక్షతోపన్యాసమున తత్త్వ విషయములను గూర్చి మిగుల విపులముగా మృదు మధుర శైలిని శ్రుతుల దృష్టాంతముల నిచ్చుచు సభికులను సంతృప్తులనుగా జేసి వీరు మతోత్పత్తిని గూర్చి వీరు నిక్కముగా ఆది యందు ద్విజులనియు మహాత్ములనియు బోధించిరి.

శ్రీమాన్ డి వెంకటనర్సయ్యగారు శ్రీమాన్ తి రంగయ్యగారు మొదలగు ప్రముఖులు దూరపథముగు ప్రదేశమునుండి విచ్చేసి సభ నలంకరించి జయప్రదముగా సభను ముగించుటలో వారు చూపిన శ్రద్ధకు మహాజనసభ కార్యనిర్వాహక సభ్యులు మిక్కిలి కృతజ్ఞులు.

శ్రీమాన్ వెంకటదాసుగారు ఈ సభ స్వచ్ఛంద సేవాసమితి యొక్క కార్యదర్శులై లఘుకులల స్వమతోన్నతి శ్రద్ధను ప్రేమతో జూపి, సభను శోభాయమాన పరచినందులకు వారు మిగుల సంస్థ సభ్యులు వీరి నిష్కళంక సేవకు నే కృతజ్ఞత ను జూపుచున్నారు

తీర్మానము సారాంశము

౧ మహాజన సభవారిచే సంఘ నియమములు యంగీకరింప బడి సంఘ కార్యనిర్వాహక సభ్యులు నెన్నుకొన బడిరి

(౨) స్వసమాచార గ్రంథములను ప్రచురింపవలె ...

(౩) స్త్రీల ... విద్యాభివృద్ధి ... తీర్మానింపబడినది

(౪) స్వమతాచార్యులు తప్ప అన్యులతో, వివాహములను చేయించరాదని తీర్మానింపబడినది

(౫) షోడశకర్మలును, శుభా శుభకార్యము లును, స్వమతసోదరులతో జేయించుకొనట్లు తీర్మానించుకొనిరి

(౬) ప్రస్తుతము విక్రిందివారలందు సంఘసంస్థలు నేర్పరచుటకు సభవారంగీకరించిరి.

సంఖ్య	పేరు	సంఘకార్యదర్శులు
(౧)	గోలీపుర	శ్రీమాన్ ఆసురి వెంకయ్యగారు.
(౨)	కనిదెన్ని	శ్రీమాన్ తిరువగిరి వెంకటదాసుగారు
(౩)	సికింద్రాబాదు	శ్రీమాన్ యతిరాజమానుజయ్యగారు
(౪)	ఆల్వాల	తిరువగిరి వెంకయ్యగారు
(౫)	చాడ (నల్లగొండ)	తిరువగిరి రంగయ్యగారు
(౬)	భీమవరం (నల్లగొండ)	,, దాస్యం పాపయ్యగారు
(౭)	నందనం (వరంగల్)	,, శేషయ్యగారు
(౮)	మర్రిపాడ (నల్లగొండ)	,, అప్పయ్యగారు
(౯)	పర్వాల (నల్లగొండ)	,, ... వెంకయ్యగారు
(౧౦)	హనుమకొండ (వరంగల్)	,, చల్లయ్యగారు

ఇట్లు
త్రిదండిస్వామి ఎస్. రామానుజం
కార్యదర్శి

వివిధ విషయములు

భారతదేశ వ్యవహారములు

కామన్సు సభలో ఇతర బెంగాలు నిర్బంధితు లను విడుదల జేయుటను గూర్చి ప్రశ్నింపగ వింటర్టను గారు ఇండియా అధికారుల అధికారమునకు అదు కాజాలమనియు బదులు చెప్పిరి భారత నావికా దళ పెట్టుబడి శాసన సభయందు ప్రవేశ పెట్టుటను గూర్చి ప్రశ్నింపగ దానివిషయము విచారించుచున్నామని చెప్పిరి మద్రాసు ప్రభుత్వము యొక్క ఖాదీ నిధినిగూర్చిన యుత్తర్వు విషయమున అనుగగ ఆ ప్రభుత్వము వారి యేర్పాటులలో జోక్యము కలిగించుకొనమని యు తెలిపిరి

గుజరాత్ వరదలు

గుజరాతు రాష్ట్రమున అమిత వర్షము వలన చాలన ష్టము కలిగినది రయిల్వే లైనులు కొట్టుకొనిపోయినవి తంతి మార్గములు చెడినవి అందువలన ఇప్పుడు సరియైన వార్తలు తెలియుటలేదు మహాత్మగాంధీ వ్యాసములందనుకున్నంగా వారము ఎంగు ఇండియా పత్రిక ప్రకటింప బడలేదు. ౯౦౦ గ్రామములు మునిగి పోయినవి అహమదా బాదు నగరములో ఒక వేయి గృహములు కూలిపోయినవి [illegible] గ్రామమున అనేక గృహములే మిగిలినవి ఇపుడు వర్షమాగిపోయినది సబర్మతి నది ప్రవాహము తగ్గినది ఈ రాష్ట్రము నాదుకొని సహాయము చేయుటకును ౩౦ వేల రూపాయల నిధి వసూలు అయినది ఇంకను వసూలు చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి ఇంకొక వారము వరకు రైలు బండ్లు నడువవు.

జెనీవా నౌకాదళ నిర్ణయ సభ

అమెరికా వారికిని, బ్రిటిషు వారికిని మైత్రి కుదరలేదు. బ్రిటిషువారు ముప్పదిరెండు క్రూయిజర్లను ౧౫౦ అడుగుల [illegible] మించకుండగను జపానువారు [illegible] మించకుండగను ప్రాతిపదికలు ఆమెరికాముల [illegible] దుస్తులను ఉండవలెనను ముగ్గురు ప్రభుత్వ ప్రతినిధి పెద్దలుండిరి [illegible] సభ ఈ నెల ౫ వ తేదీ జరుగును.

౧౦౦ మార్వాడీలు అరెస్టు చేయబడిరి

కలకత్తా నగరమున ప్రతి [illegible] గుమాస్తాలు [illegible] పోలీసువారు దాడి [illegible] మార్వాడీలను అరెస్టు చేసిరి దీనికి కారణము ప్రవలనమునకు [illegible] కొందరు తిప్పలు చేయుటకై గొడవలు కొట్లాటలు

రాయలు కమిషనుకు మోసపోకుడు

భారతదేశము బొంబాయి నగరమున పత్యా కలిగినది [illegible] రాయలు కమిషను గూర్చి నమ్మకము కలిగి యుండవలదనియు, భారతీయులు విలువడుచు ముందు ప్రభుత్వము స [illegible] వారు చెప్పిరి మొదటను భారతదేశమును చూడవలె నా ముద్దున్నా [illegible] చంపి హత్య జేసినట్లు జరుగుచున్నదనియు చెప్పిరి [illegible]

చైనాదేశము వరదలు

[illegible] రాష్ట్రములో [illegible] ప్రవహించుటచే [illegible] దేశమున గల [illegible] కొట్టుకొని పోయినవి గల నేల మునిగి పోయిరి ఏడు జిల్లాలు [illegible] లక్షల రూపాయల నష్టము కలిగినదని తెలియ వచ్చినది

ఈస్టు ఇండియా కంపెని రైల్వే

ఈ రైల్వే కంపెనీ వారు ప్రయాణికులకు బండి యందే వసతి జేసియున్నారు ప్రతి బండియందు మన్నన [illegible] మూడవ తరగతి బండియందును ఉద్యోగులు (పైవులు) ఉండును పరుండుటకు కూడ వసతి [illegible]

ఆంధ్ర మహాసభ స్థాయిసంఘము

ఆగస్టు 2 వ తేది ఆదివారమురోజు బెజవాడలో కాశీనాథుని నాగేశ్వరరావు గృహమున ఆంధ్రమహా సభ స్థాయిసంఘ సమావేశము జరుగును

పత్రికలపై దాడి

హిందూస్థాను దినపత్రిక యొక్కయు ఇండి పెండెంట్ నేషనల్ హెరాల్డు పత్రికా కార్యాలయము లను ౧౬ జూలై రోజు మధ్యాహ్నము పోలీసువారు సోదా చేసిరి [illegible] చైనా [illegible] పత్రికలో ప్రకటింపబడిన “చైనా దేశము” అను వ్యాసములు పుస్తక రూపమున ప్రకటింప బడుట దానిని మద్రాసు ప్రభుత్వము వారు నిషేధించినందున బొంబాయి ప్రభుత్వము వారు నిషేధించిరి శాంతి పత్రి కాఫీసు సోదాచేసి కరపత్రములు ఇతర పుస్తకములు పోలీసు వారు తీసుకొని పోయిరి మిరాజ్కర్ గారి యింట సోదా గావించి అనేక పత్రములు తీసుకొని పోయిరి

పత్రికాసంపాదకులకు గౌరవము

బొంబాయిలో [illegible] శ్రీమతి సరోజిని నాయుడు గారి అధ్యక్షతక్రింద [illegible] పత్రికా సంపాదకుల గౌరవసభ జరుపబడెను అన్ని మతములకు జేరిన నాయకులు [illegible] పత్రికా సంపాదకుల సేవలను [illegible] అందుచే జాతికి గౌరవము [illegible] సరోజిని నాయుడు గారు సభ ముగించుటకు [illegible]

మహాత్మగాంధి ఆరోగ్యము

ఈసారి మహాత్ముడు [illegible] బెంగుళూరు [illegible]

ఆంధ్ర విశ్వవిద్యాలయము

శ్రీ రాజా గోడే నారాయణ గజపతిరావు బహద్దరు గారు జయపూరు [illegible] ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు రు ౫౦౦౦౦ లు [illegible]

మైసూరు పన్నుల తగ్గింపు

మైసూరు దివాను [illegible] రోజున రాజ ప్రతినిధి [illegible] ప్రజల అధికారులు [illegible] మైసూరు మహారాజా గారు రాజ్యమునందు [illegible] తగ్గించుటకు [illegible] ప్రతినిధి [illegible] తగ్గింపుకు గారణము

నూతన విశేషము

కృష్ణాజిల్లా [illegible] గ్రామమున నొక వెలుగు [illegible] మహాత్ముల [illegible]

గోలకొండ పత్రిక
ప్రమాదీచ సంవత్సర శ్రావణ శు॥ ౬
బుధవారము

లోకమాన్యుడు

లోకమాన్య బాలగంగాధర తిలకుగారు స్వర్గమలంకరించి గత సోమవారము నాటికి [illegible] సంవత్సరములు గడచినవి. లోకమాన్యుడు "స్వరాజ్యము నా జన్మహక్కు" అని బోధించెను. వీరు నిష్కామ కర్మయోగులు. రాజకీయములలో నెంత జ్ఞానముండెనో అంతకన్న రెండింతలు గణిత శాస్త్రమునందును, వేదాంతమునందును ప్రవీణులైయుండిరి. ప్రభుత్వమువారు కఠినశిక్ష విధించి విశ్రాంతి కల్పించినను, ఆసమయమున భగవద్గీతా వ్యాఖ్యానము, వేదముల ఆర్కిటిక్కు ఉత్పత్తియు, మొదలగు ఉత్కృష్ట గ్రంథములను రచించి విదేశ పండితులచే మెప్పుబడసిరి. వారు సజీవులైయున్నచో ఇంకెన్ని యుద్గ్రంథములు వెలువడియుండునో! వీరు స్వరాజ్య సంపాదనము గూర్చి ప్రబోధించి ప్రభుత్వమువారి ఆగ్రహమునకు గురియై యెన్నియో కష్టములు సహించిరి. లోకమాన్యుని జీవితము అపజయములతో నిండియున్నది. మితవాద నాయకులును, ఆకాలము నాటి ముఖ్య రాజకీయ నాయకులును, వీరిని అతివాదియని నిరసించిరి. స్వరాజ్యము, వందేమాతరం, అను శబ్దములు బహిరంగముగ నుచ్చరించుటకన్న వీలులేని కాలమున వీరు నిర్భయముగ స్వరాజ్యము గూర్చి భారత దేశమునందు చాటిరి. వీరి కృషి ఫలితముగనే గాంధీ మహాత్ముడు నాయకత్వము వహించగ ప్రజలు తోడ్పడిరి. ప్రభుత్వమువారు యెన్నియో సాకులు నిర్బంధించిరి. అయినను తిలకుగారి హృదయమునందున్న స్వాతంత్ర్యాగ్ని ప్రజ్వరిల్లుచుండెనేకాని చల్లారలేదు.

ఈ మహా మహుని జీవితము భారతీయులకెల్లరికిని ఆదర్శప్రాయమై యున్నది. వీరి గీతావ్యాఖ్య పఠనము నిర్వీర్యులగు భారతీయుల కర్మయోగులు జేయుటకు తోడ్పడుచున్నది. ఇట్టి స్వార్థత్యాగి, కర్మయోగి, స్వాతంత్ర్య ప్రియుని జీవితమునే ఆదర్శముగా గైకొని భారతదేశ దాస్య విముక్తికై కృషి సలుపక మన నాయకులు "ఎవరికి వారే యమునా తీరే" అనునట్లు ప్రతివారు తమయభిప్రాయమే యుత్కృష్టమని తలంచుచు, లోకమాన్యుని విధానమునకు వ్యతిరేకభావము గల్పించి పెనుగులాడుచున్నారు. ఏ పార్టీవారా పార్టీ పద్ధతినే తిలకుగారామోదించిన పద్ధతియని వాదించుచున్నారు. దేశమునందిట్టి భేదాభిప్రాయములు ప్రబలియున్నంతవరకు దాస్యవిముక్తి యెట్లు కలుగును?

ఇకనయినను తరుణము మించలేదు. నాయకులు తమ అభిప్రాయములు మార్చుకొని ఏకాభిప్రాయమునకు ప్రయత్నించిననో లోకమాన్యుని ఆశయము నెరవేరును. దీనికి ముఖ్యముగ హిందూ మహమ్మదీయ మైత్రియావశ్యకమై యున్నది. ప్రస్తుత మీవిషయమున నెంత ప్రబోధము జరిగినంత తక్కువయే. నాయకులు కొన్నాళ్ళిటువంటి భేదాభిప్రాయములు కలిగి యుండిన సాంఘిక ద్వేషానలము మారుమూలలకు ప్రాకి తీరనినష్టము కలిగించును. ఇరువురు కలహించుచున్న మూడవవారు పరిపాలించుచుండవలయునుగదా. కనుక నాయకులేకాభిప్రాయులై భారత దేశవిముక్తికై పాటుపడెదరని నమ్ముచున్నాము.

చాత్తాది వైష్ణవ సభ

ఈ సంఘమువారి ప్రథమ సమావేశము శ్రీమాన్ కేశవ పట్నం పరవస్తు [illegible] వాళ జియ్యరు గారి యాజమాన్యమున జరిగినది. సభయందొసగిన ఉపన్యాసముల వలన వారి సంఘాభివృద్ధికి గట్టి ప్రయత్నము చేయుటకుత్సాహ మెంతగలదో తెల్లమగుచున్నది. తీర్మానింపబడిన విషయములలో భిక్షావృత్తి నిషేధమును, దురాచారముల త్యజించుటయును, ముఖ్యములయినవి. వీరు గౌరవ జీవనమవలంబించుటకు తీర్మానించుకొనిరి. ప్రస్తుతము పది స్థలములయందు శాఖా సంఘములు స్థాపింపబడినవి. ముందు సభకు వీని ద్వారా విశేష ప్రచారము జరుగునని నమ్ముచున్నాము. శాఖోపశాఖలుగ వివిధ సంఘములు పుష్పించి, ఫలించిన, మహావృక్షమనదగు హిందూ సంఘమభివృద్ధి పొందుటలో సంశయము లేదు. అయినను నీ ప్రత్యేక సంఘములు, ఇతర సంఘములపై ద్వేషము, అసూయాదుల విడనాడి అన్నియు హిందూ ధర్మమునకు చెందినవని తలంచి పరస్పర స్నేహము ప్రవర్తిల్లుటకు ప్రయత్నించిన లాభప్రదము.

పి. యర్. శర్మగారు

హైదరాబాదు బాల సరస్వతీ నిలయ సంస్థాపకులలో నొకరును, సుజాత సచిత్ర మాస పత్రికా సంపాదకులును, ఆంధ్ర భాషాభివృద్ధికై నిరంతరము బాల్యమునుండి పాటుపడుచున్న వారునగు శ్రీయుత పి యర్ శర్మగారు ఎల్ ఎల్. బి పరీక్షయందుత్తీర్ణులగుటచే మేమభినందించుచున్నాము. వీరు యుత్సాహవంతులగు యువకులు. వీరి మూలమున నిజాం రాష్ట్రమందు ఆంధ్ర సచిత్ర మాస పత్రికలు లేని కొఱత దీరినది. వీరు నిరంతరము, భాషా సేవయు, దేశసేవయు, జేయుటకు పరమేశ్వరుడాయురారోగ్యైశ్వర్యములు ప్రసాదించు గాత!

ప్లేగు వ్యాధి

సికింద్రాబాదు నంకలి షాగాకు బజారులో ఈ వ్యాధివలన యిద్దరు రోగపీడితులయిరని తెలియవచ్చినది. నిజముగనిది చెడు సూచనయే. అయినను ప్రజలు భీతిచెందక రోగ నివారణోపాయము లవలంబించుట శ్రేయస్కరము. ముఖ్యముగ గృహములు శుభ్రముగ నుంచవలయును. ఆరోగ్య శాఖాధికారులు సూచించు విధానము ప్రకారము నడచిన ఈ వ్యాధి వ్యాపించజాలదు. కనుక ప్రజలు అశ్రద్ధ వహించక నివారణోపాయముల నవలంబించెదరు గాక! ఆరోగ్య శాఖవారు ప్రజలకు వ్యాధి నివారణోపాయములు సూచించెదరని నమ్ముచున్నాము.

శ్రీయుత గుడిపాటి వేంకటచలముగారు
బి ఏ ఎల్ టి

విఖ్యాత గ్రంథ రచయితలును, ఆంధ్రవిద్యాభిమానులును నగు వీరు [illegible] దినముల క్రింద హైదరాబాదునకు దయచేసినారు. పలువురు ఆంధ్రాభిమానులు వీరిని దర్శించి వీరితో సంభాషించిరి. వీరు శ్రీయుత గాడేపల్లి సూర్యప్రకాశరావు ఎం ఏ ఎల్ టి గారి అతిథులు. శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయ పక్షమున వీరి యుపన్యాసమొకటి చేయింపదలచిరి కాని అవసర మనుకూలము కలుగలేదు. సోమవారము రాత్రి ౮ గంటలనుండి పలువురుమిత్రులు శ్రీ సూర్యప్రకాశరావు గారివలన నాహ్వానింపబడిరి. అప్పుడు అల్పాహారపు విందు వీరి గౌరవార్థము జరిగినది. గ్రామఫోను గీతములు [illegible] గుడిపాటి వారిచే అతిథులు ఆనందింపజేయబడిరి. వీరింకను రెండు మూడు దినము లుందురని తెలియుచున్నది.

ఆంధ్ర [illegible] సేవా [illegible] వారు [illegible] శ్రీశర్మ గారి గోష్ఠి [illegible] హైదరాబాదు [illegible] సంతోషము [illegible]

స్థానిక వృత్తాంతములు

కొత్త న్యాయమూర్తిని సన్మానించుట

గత శుక్రవారమునాడు గౌలిగూడెము లోని శ్రీరామ మందిరమున పండిత న్యాయమూర్తి గిరిరావు గారి అధ్యక్షతతో నొక బహిరంగ సభ న్యాయమూర్తి గారిని అభినందించుటకై జరిగినది. సభ సనాతన ధర్మ సంఘ పక్షమున సమావేశ పరుపబడినది. విద్వాన్ అనంత శాస్త్రి, శ్రీమాన్ హయగ్రీవాచార్యులు సంస్కృతమున నుపన్యసించిరి న్యాయమూర్తి గారు సనాతన ధర్మము యొక్క ప్రాశస్త్యమును గూర్చి విపులముగ గంట సేపు ఉపన్యాసము నిచ్చిరి. ౨౦౦ కంటే ఎక్కువ మంది హిందూ మహాజనులు దయచేసి యుండిరి.

శ్రీ పి. యన్. శర్మ బి. ఏ. ఎల్ ఎల్. బి గారు.

గత శనివారమునాడు సాయంత్రము ౬-౪౦ గంటల వేళ మడీబజారులోని కన్యావిద్యాలయ మందిరమున శ్రీ శర్మగారి గౌరవార్థము ఆంధ్ర వాలంటీయరు కోరు పక్షమున సభ సమావేశమయ్యెను. సుమారు ఏబదిమంది గొప్పవారు దయచేసి యుండిరి. శ్రీయుత పింగిలి కోదండ రామరెడ్డిగారు అధ్యక్షులుగ నెన్నుకొనబడిరి. అధ్యక్షుని యెన్నికను గురించి ఉపపాదించినవారు శ్రీయుత మృత్యుంజయరావు బి.ఏ. ఎల్ ఎల్. బి. గారు. ఆమోదించినవారు శ్రీయుత దత్తాత్రేయరావు బి. ఏ. ఎల్ ఎల్. బి గారు తరువాత మాడపాటి హనుమంతరావు గారు ఆంధ్ర వాలంటీయరు కోరు యొక్క స్థాపనము, సేవ మున్నగు వానిని వివరించి చెప్పిరి. తరువాత వాలంటీయర్ల నాయకులగు శ్రీయుత కృష్ణస్వామి ముదిరాజుగారు కృతజ్ఞతా వందనములు సమర్పించిరి. తరువాత సభాసదు లందరును ఫలహారముల భుజించిరి. ఈ విందు ఆంధ్ర వాలంటీయరు కోరు పక్షమున మహా ఘనముగ జరిగినది. పదార్థములు ప్రత్యేకముగా వాలంటీయర్ల నాయకుని వలన సిద్ధము చేయించబడెను. ఆంధ్ర ప్రముఖులు అనేకులు దయచేసి విందునందు పాల్గొనిరి. మహారాష్ట్ర ప్రముఖులలో పలువురును, సేట్ ముకుందదాసు ముందడా గారును ఇంకను ఎందరో మహాశయులు విచ్చేసిరి. పాఠశాల బాలికల పాటలు మనోహరములుగ నుండెను.

సమాప్తమైన తరువాత (౭) గంటల మీదట, అధ్యక్షులుగా నిర్ణీతులైయుండిన శ్రీ శ్రీ కొత్వాలు వేంకటరామారెడ్డి గారు దయచేసిరి. వీరింతకుమున్నె కొన్ని ముఖ్యరాజ్య కార్యములందు నిమగ్నులైయుండి టెలిఫోను పంపినందున వేరే అధ్యక్షుని నెన్నుకొని కార్యము జరుపబడి యుండెను. శ్రీ కొత్వాలుగారు (౯) గంటలవరకు ఉండి వివరము లన్నియు తెలిసికొనిరి శ్రీ శర్మగారిని యితర విద్యార్థులను, ఆంధ్ర పట్టభద్రులు చాల ఆదరించి సంభాషించిరి ౮, ౯ సంవత్సరముల వయస్సుగల బాలికలతో పాట పాడించి ఆనందించిరి వారికి మిఠాయి పెట్టించిరి రాత్రి ౯ గంటలకు విందు సమాప్తమయ్యెను కరతాళధ్వనులతో సభ సమాప్తమయ్యెను

తిలకుగారి వ్యాఖ్యానము.

గత సోమవారమునాడు సాయంత్రము ౬-౪ గంటలకు లోకమాన్య తిలకుగారి జ్ఞాపకార్థము వివేకవర్ధనిలో సభ జరిగెను విద్యార్థులగు పండిత కేశవరావుగారు అధ్యక్షత వహించిరి. శ్రీయుతులు పల్లెట్కూరుగారు బి. ఏ. ఎల్. ఎల్. బి, కోదండరామ రావుగారు [బాలసరస్వతీ లైబ్రరీ కార్యదర్శులు] డాక్టరు డానిరో, శంకరరావు, రాఘవేంద్రరావు మున్నగువారు లోకమాన్యుని సేవా విశేషములను ప్రశంసించిరి. తుదకు అధ్యక్షులు ఉపసంహారోపన్యాసము జరిపిరి

రక్షకశాఖ

పోలీసు ట్రేనింగుస్కూలు అధ్యక్షులగు మనోహరలాల్ పూరిగారు సెలవు గైకొనుటచే వారి స్థానమున వరంగల్లు మొహతెమీములగు మిస్టర్ ఆర్. సి. అయ్యంగారు నియమింపబడిరి.

వార్ధా అల్లరి

నాందేడు జిల్లాలోని వార్ధా నాయందు జరిగిన హిందూ మహమ్మదీయుల అల్లరులను విచారించుటకై ఇచ్చటినుండి స్పెషల్ మెజిస్ట్రేటు గారును, పోలీసు సుపరింటెండెంటు గారు వెళ్లినట్లు తెలియుచున్నది. ఈ నేరములో నిందితులైన మహమ్మదీయులు జమానతు మీద వదలబడియున్నారు వీరికి గ్రామస్థులగు హిందువులే జమానతు పడిరట. అందులో నొకటి నల్గురు బ్రాహ్మణులేయుట. [నిజాంవిజయ]

శ్రీమతీ సత్యవతీ బాయి

డాక్టరు పండితి రామస్వామి నాయుడుగారి పుత్రికారత్నమగు ఈయువతి మరి నలుగురు విద్యార్థినులతో గూడ లక్నోలోని స్త్రీల కాలేజియందు ఎఫ్. ఏ తరగతిలో చదువుటకై నిన్న (మంగళవారము) వెళ్ళినారు. స్టేషనునద్దకు వీరిని వీడ్కొలుపుటకై తండ్రిగారును వారి మిత్రులును, ఎలిజబత్ బాలికా హైస్కూలు ప్రిన్సిపాలుగారగు అమెరికను మిస్ షిమడీయు, శ్రీమతీ మాణిక్యమ్మ బి. ఏ. గారును దయచేసియుండిరి ఈ ఆంధ్ర యువతియొక్క విద్యాభ్యాసవాసక్తి ప్రశంసార్హము. డాక్టరుగారు గొప్ప స్త్రీ విద్యాభిమానులు తల్లిగారును, చెల్లెలుగారును సికింద్రాబాదు వరకు వెళ్లి సాగనంపి వచ్చిరి.

బహిరంగలేఖకు ఉత్తరము

పెద్దపల్లి దొరవారగు శ్రీ రాజేశ్వర రావుగారి అంత్య సంస్కార విషయమున హైదరాబాదునందలి కొందరు హిందూ మహాశయులొక బహిరంగ లేఖను శ్రీ శ్రీరామరావుగారు (హైకోర్టువకీలు) హనుమకొండ గారికి పంపి యుండిరికదా ఈ లేఖకు శ్రీరావుగారు ప్రత్యుత్తరము పంపిరని తెలియుచున్నది. వివరములింకను లభింపలేదు. ముందు ప్రకటింపబడును.

గణపత్యుత్సవము

ఆంధ్ర బాలికల గణపతి మేళా విషయమున ప్రయత్నములు జరుగుచున్నవి. ప్రతి సంవత్సరము సుమారు ౧౦ మేళాలు ఆంధ్రులవి సమ్మేళనమునకు వచ్చుచుండెను. ఈసంవత్సరమిట్టి మేళాలు ఆంధ్రులవి ఎన్నికలవో పలువురు ఆంధ్రులు తెలిసికొన గోరుచున్నారు. కనుక ఆయా మేళాల కార్యకర్తలు గోలకొండ పత్రికాముఖమున తెలియజేసిన చాల ఉపయోగకరముగ నుండును. అట్టి వృత్తాంతము నెక్కువ శ్రద్ధపూనదగును.

కీ. శే. రాజేశ్వరరావు కర్మక్రియలు

అంజుమన్ ఇస్లామియల్ సభాపతిమున శుక్రవారమునాడు మక్కా మసీదునందు అబ్దుల్ బాకీలు సా॥ మర్హూం (పేరులు రాజేశ్వరరావు దొ॥ పెద్దపల్లి) స్వర్గలోక ప్రాప్తికొరకు ఖురాను మంత్రగ్రంథము చదువు సభ జరుపబడును.

నగరరక్షక శాఖా ప్రకటన

మోటారుబండ్లు తోలువారు వర్షాకాలము నందు రోడ్డుపై నడచువారికి అపాయము కలుగునని తెలిసికూడ, బురద, నీరుచే నిండియున్న రోడ్డుమీదని గుంతలవద్దను బండ్లను వేగముగ నడిపించి వస్త్రములు మలినము చేయుచున్నారు. కనుక ఇట్లు జరుగకుండ నిగ్రానిజేయుటకు పోలీసుల కాజ్ఞాపించ బడినది.

దొంగతనము

చార్మినారునందు బహదరాలు వకీలుగారి గృహమున సుమారు రెండువేల రూపాయల నగలు పట్టపగలపహరింప బడినవి. పోలీసువారు శోధించుచున్నారు.

నైజాం కాలేజినందొక బైసికిలు దొంగిలింప బడినది.

శ్రీనిజాం ప్రభువుగారు

గత ఆదివార ముదయము ౯, ౧౦ గంటలకు ప్రభువుగారు నవాబు బహదూర్ జంగ్ బహద్దరు దేవిడీయందు జరుగుచున్న ముజ్రాలు చూచుటకై విచ్చేసిరి ౧౧ గంటలకు తిరిగి రాజసౌధమునకు వెడలిరి. మహారాజా బహద్దరుగారు వచ్చియుండిరి

భారత సేనా నాయకుడు

ఫీల్డుమార్షలు సర్ విలియంబర్డువుడ్ గారు గత గురువారము ఉదయము ౭-౩౦ కి సికింద్రాబాదుకు విచ్చేసిరి వారి ఆగమన గౌరవార్థము ఫిరంగులు ప్రేల్చబడినవి. సికిందరాబాదులో పెరేడు ఆట, ఆనోకేకసి దెన్నియందు ఉపహారవిందు (లంచ్) జరిగినది. నవాబు అఫ్సరుల్ ముల్కు గారితో కలియుటకు గోల్కొండకు పోయిరి. రాత్రికి రెసిడెన్సియందు విందు జరిగినది. గత ఆదివారము వారు గోల్కొండ మునందు ప్రార్థనలు సలిపిరి. అనంతరము సైనికులను, వారి సాధనములను వీక్షించిరి. మహారాజా బహద్దరు గారి వద్ద విందుగుడిచిరి. సికింద్రాబాదులో జరుగుచున్న సంగ్రామ ప్రదర్శనముల వీక్షించి విజయమును పొందినవారికి బహుమతులనిచ్చిరి. మొన్న రాత్రి బొంబాయికి పోయిరి.

తిలకుగారి హరికథ

గత శనివారమునాడు సాయంత్రము గౌలిగూడెములోని బాలసరస్వతీ గ్రంథాలయ మందిరమున తిలకుగారి కథ కీర్తనముగా చెప్పబడెను. పెద్దలు పలువురు దయచేసియుండిరి. తిలకుగారి పుణ్యదిన సందర్భమున గ్రంథాలయ కార్యదర్శిగా లొనర్చిన కైంకర్యము చాల ప్రశంసనీయము.

బహిరంగసభ

శ్రీ రాజేశ్వర రావుగారి అంత్య సంస్కారము విషయమున జరిగిన చర్యలనుగూర్చి ఆలోచించుటకు హిందువుల బహిరంగ సభయొకటి జరుగనున్నది కందస్వామి తోటలో జరుగునని తెలిసినసభ ఇంకను తెలుపవచ్చినది సభ యెప్పుడు జరుగునో ముందు ప్రకటింపబడును

పోలీసు మొహతెమీములు

ఆరిఫ్ ఖాన్ సా॥ మహబూబా నగరమునుండి నాందేడునకు అబ్దుల్లఖైరు అబ్దుర్రహిమాన్ సా॥ నాందేడునుండి మహబూబా నగరమునకు మార్చబడిరి

స్వామి యోగీశ్వరానందగారి ఉపన్యాసము

[illegible] బెంగుళూరు, శ్రీ రామకృష్ణ మఠాధికారులగు స్వామి యోగీశ్వర నందగారు ఎ ఎ ౧౧ ఆగస్టు [illegible] తేదీ ఉదయము [illegible] రెడ్డి విద్యాలయ [illegible] వేదాంతోపన్యాసములు గావించెదరు అందరు విచ్చేయ ప్రార్థనలు

N B ఆగస్టు [illegible] తేదీనుండి ప్రతి మంగళవారము [illegible] ద్రాబాదు మార్కెటు నందలి [illegible] రూమునందు [illegible] ఉపన్యాసము చేయబడును

[illegible] కార్యదర్శి

ప్లేగు

సికింద్రాబాదు నందలి [illegible] బజారునందు ఆగస్టు [illegible] తేది ఇద్దరు ప్లేగువ్యాధి గ్రస్తులయిరని ఆరోగ్య శాఖాధికారి నివేదికవలన తెలియుచున్నది

విచారము

ఆంధ్ర [illegible] సేవాగ్రేసరులు [illegible] ఎహోయా [illegible] మరణించిరని [illegible] కార్యదర్శి [illegible] న్నారు

[illegible]

[illegible] సా॥ విద్యాశాఖ [illegible] మునకు [illegible] సా॥ [illegible]

[illegible]

([illegible] హిందూ [illegible])

[illegible] ముఖులగు [illegible] రాజేశ్వరరావు గారు [illegible] ఇస్లాము మత [illegible] స్థితి పెట్టబడినట్లు [illegible] హిందూ [illegible] యందు [illegible] ఇస్లాము మతమును స్వీకరించిరనియు అబ్దుల్ [illegible] నామముగా పెట్టుకొనినియు [illegible] ఆంత్య కాలము [illegible] పెట్టబడియుండ మహమ్మదీయ [illegible] పెట్టబడిరనియు [illegible] ఇంతకాలము నుండి హిందూ సంఘము [illegible] ఎహించుట [illegible] తెలియవచ్చినదేకు [illegible] నాటినుండి [illegible] మృతుని అంత్యకర్మ [illegible] తెలియవచ్చినది మృతుకుని బానమరది యగు కొండేపలకల గోపాలరావు గారు కర్మ చేయుచున్నారట ఇటువంటి కీర్తిశేషుని మతాను సారముగా కీర్తిశేషుని బంధువర్గము వారందరును అనసేల [illegible] హిందువులు [illegible] మతానుసారమే ఇట్టి [illegible] కొందరు పండితులు శాస్త్రాధారములను చూపించి కర్మ ఆరంభించ వచ్చునని అన్నట్లు తెలియవచ్చినది మృతునుని అంత్య కర్మలు [illegible] అనుశాసనముగను హిందువులు హిందూ మతానుసారము గను జరుపుట శాస్త్ర సమ్మతమేనా? ఈకుటుంబము వారికి ఇస్లాము మతమును నవలంబించ నెలెనని యున్నచో [illegible] ముగా నుండవేల? బహిరంగముగా నేల స్వీకరించరాదు కర్మ అటు జరుపుటకు పండితులెట్లు సమ్మతించిరో మరియొక్కము కనుక పంపు సంస్కార పరాయణులు ఈవిషయమున పరిశీలించి శాస్త్రము ఇటి కర్యలను సమ్మతించునా? పత్రికాముఖమున ప్రకటించ ప్రార్థన ఈచర్యలు శాస్త్ర విరుద్ధమే యైనచో ఈకుటుంబము వారి విషయములో తగు శ్రద్ధ తీసికొని సూచనలొసగ వేడుచున్నాము అదృష్టవశమున శ్రీ శ్రీ పుష్పగిరి భారతీ స్వాముల వారు ప్రస్తుతము జనగామ తాలూకాలో చేరిన కురచ పల్లెయను గ్రామమున చాతుర్మాస్య వ్రతము జరుపుచున్నారు శ్రీస్వాముల వారి దృష్టి ఈవిషయమున [illegible] శ్రీస్వాముల వారు ఈ విషయమున తగు చర్య తీసికొనెదరని నమ్ముచున్నాము

గోష్ఠి

[illegible] తాలూకాకు ప్రధానస్థలమయినను [illegible] [illegible] నకు కూడ బురద [illegible] ఆగకొనుచెరువు శ్రద్ధ కొనరో తెలియదు

పాఠశాల

ఇట వ్యాపమైన పాఠశాల యున్నట్లు గాక [illegible] విద్యనేర్ప [illegible] వేలకొలది జనసంఖ్యగల [illegible] మున నొక మంచి పాఠశాల లేకుండుటచే పౌరులెంత ఆపదలో [illegible] విశగమగుచు [illegible]

తపాలా ఆఫీసు

నాలుగైదు సంవత్సరముల క్రితము తపాలాఫీసు నుండెను [illegible] కొంద [illegible] ఖర్చులగరించుట కొప్పు కొననందున తపాలశాఖవారు కొలగించిరి వేలజనసంఖ్య గల [illegible] తాలూకా ప్రధానస్థలమున తపాలాఫీసు లేకుండుట విచారణీయమే

అంగడి

ప్రతి శుక్రవార మిచట అంగడి జరుగును [illegible] పల్లెవారు వచ్చి క్రయ విక్రయములు సేయు దురు పది సంవత్సరముల నుండియు అవిచ్ఛిన్నముగ జరుగుచున్నదిది

[illegible]

శ్వేత రహస్యమును [illegible] యంత్రము

దీని యుపయోగము [illegible] [illegible] [illegible] తెలియక నే [illegible] యంత్రమును [illegible] విషయములు [illegible] తెలిసికొన వచ్చును [illegible] తెలిసికొన వచ్చును దీనితో పలకరించుల [illegible] తయారు [illegible] పటములు అందమైనవి నాలుగు నాలుగు పంపబడును దీని ధర రు ౩-౦-౦ మరేదేశములకు వి పీ మూలముగా పంపుడవు [illegible] ముందుగానే పంపవల యును

పారిసు ఎంపోరియము

[illegible] మద్రాసు

[illegible]

౧

మాకడ్డ నూతన [illegible] గల [illegible] పెద్ద కాగితములపై ముద్రించిన కొత్త [illegible] తులు విక్రయమునకు సిద్ధముగా నున్నవి నూర్ ప్రతు లకు రు ౩ మాదిరి ప్రతులుకోరువారు అణాతపాల బిళ్ళ పంప లయును

గోలకొండ ముద్రాక్షరశాల,

త్రూపుబజారు,

హైద్రాబాదు (దక్కన్)

ఉచితము ఉచితము

అందరికిని ఉచితముగా బంపబడును

ఈ గ్రంథము నందు శరీరవ్యాయామ విషయములు [illegible] [illegible] దీనివి [illegible] నా యొక్కయు, నాశిష్యుల యొక్కయు [illegible] పద్ధతుల [illegible] పటములు గూడ [illegible]

నా అనుభవ శాస్త్రీయ శరీర వ్యాయామ పద్ధతి.

గలవు దీనిని సమగ్రముగ పఠించితిరేని నావ్యాయామ పద్ధతి మీకు బాగుగా బోధపడగలదు ప్రతిభారతీ యుడనకు దీని ఒసగిన మాత్రమున నూతనోత్సాహము ను శరీర వ్యాయామాసక్తియు కలిగి తీరును తపాలా ఖర్చుకు మాత్రము రు ౦-౨-౦ అణాలు పంపితిరేని యీ గ్రంధము వెంటనే పంపబడును దీని వినాదీవ యాత్రయందు నిస్సంశయముగ మార్పుకలిగి తీరును ఈ సమయము పోగొట్టుకొనకుడి ఈ విషయముమీ చిత్తమునందుండగనే లేఖను వ్రాయుడు

ఆయురారోగ్య బలము వనుభవింతురు గాక

ప్రొఫెసర్ [illegible] రావు [illegible] శరీర వ్యాయామ [illegible] [illegible] (సిటి

తమాషా ముచ్చటలు

(ఒక పాఠక ప్రసంగి)

హైదరాబాదులో ఏమూల చూచినా ఏసందులో చూచినా ఒకటే ముచ్చట ఒకటే చర్చ. రాజీపడు ముచ్చటు వచ్చిన తరువాతనే గాని ఇద్దరు హిందువులు కలసినారంటే ముట్టమొదట ముచ్చట ఇదియే. కాని మరేది కాదు. ఏది అది?

*　*　*　*

ఏమంటున్నారు? పెద్దపల్లి దొరవారి చావు "ఇదేమి అన్యాయమయ్యా, బ్రాహ్మడు" దొరవారికి తెలియకుండా మహమ్మదీయమతము పుచ్చుకున్నప్పుడు అవలంబించుట యేమిటి? ఇష్టముంటే మహారాజావారికి బహిరంగముగానే చెప్పిపోయినాడా? మనవారు ఊర్కొన్నారా? ఇన్నాళ్లు ఆర్యధర్మములోనుండి ఇన్నాళ్లు బ్రతికి ఇంత వెనుక వచ్చినట్లు చేసినాడే' అంటున్నారు కొందరు

*　*　*　*　*

ఆయన అవలంబించవలెనయ్యా అవలంబించితే జుట్టూ జందెమూ ఉంచుకుంటాడా? శవమునకు జుట్టూ జందెము ఉంచెదరా! అందువల్లనే కదా షరియత్ ప్రకారము మహమ్మదీయ మతాచార్యులు [illegible] శవము మహమ్మదీయ మతము యొక్క అంత్య సంస్కారములకు పనికిరాదు [illegible] అన్నారటయ్యా. తుదకు చనిపోయినవారి స్నేహితుడగు మహమ్మదీయుడు ఎటాగో తన స్నేహితులు కొందరిని సమాధాన పరచి చచ్చినవారి [illegible] అతని స్నేహితుల వెంట తీసికొని గోరీలో పెట్టించి [illegible]! మహమ్మదీయులలో మాత్రము ధర్మనియమము లేదయ్యా! [illegible] అని [illegible] కొందరు

*　*　*　*　*

'మీ తెలివితెల్లారా! శవమునకు జుట్టు కత్తిరించి సున్నతులు చేసి తురకమతములో కలుపుకొని గోరీలో పెట్టారని గొప్పగొప్ప పత్రికల్లో వచ్చిందోయి, చచ్చిపోయిన తరువాత [illegible] కనుకనే చేశారుసుమ' అని అనేకులనుచున్నారు

*　*　*　*　*

హైదరాబాదులో పెద్దపెద్ద హిందువులు వెంతో విచారపడ్డారట! [illegible] నొచ్చుకున్నారట! ఏమి చేతాము అని చేతులు పిసుకుకున్నారట! కొందరు కన్నీరు విడిచినారట! విడిచి ఏంచేస్తారు! బ్రాహ్మణుని [illegible] భార్య, [illegible], అల్లుడు, ఇద్దరు బిడ్డలు అందరికంటె [illegible] చప్పుడు చేయక [illegible] గొప్పబుద్ధుల తురకలకు అప్ప

చెప్పినప్పుడు ఇతరులేమి [illegible] వ్రాయకుండా ఉంటారా? అని కొందరు

*　*　*　*　*

'[illegible] గారి తప్పులేదయ్యా మామయ్య ఆజ్ఞ ప్రకారము చేశాడయ్యా. ఎవరు అడిగితే, [illegible]! ఏమని? నాకేమి తెలియకుండే [illegible] వచ్చి పోయినాడని చెప్పినారు [illegible] మహమ్మదీయుల [illegible] పెద్దపల్లిలో హిందూధర్మము ప్రకారము సంస్కారము చేయించవలసినదని విల్లు వ్రాసి పెట్టినాడు నేను అక్షరం అక్షరము అట్లే చేసి [illegible] అన్నారు [illegible] ఇట్టి తంటాలపనికి ముందు [illegible] అంటారో ఏమో! అని నేను స్పష్టముగా ([illegible]) చెప్పినాను నాదేమి దోషములేక అని అన్నారు. ఇక కట్టిగా చెప్పిన తరువాత ఆయనను అనవలసిన పని లేదయ్యా ఆ సత్యసంధుడు! హరిశ్చంద్రుని వంటివాడయ్యా' అని కొందరనుచున్నారు

*　*　*　*　*

'గోరీచేసిన రోజు మరునాడు మామయ్యగారింటినుంచి వచ్చిన యిద్దరు బంధువులు చూచుటకు ఆ గోరీవద్దకు పోయినారట ఊరకపోతే తంటాలు [illegible] అని రెండుపైసల సాంబ్రాణి రెండుపైసల పూలు, రెండుపైసల బెల్లము కొని వానిని అక్కడ ఉపయోగించి వచ్చారట! నిజమో అబద్ధమో కాని వారక్కడ వుండగానే [illegible] యున్నది [illegible] రావుగారి భార్య [illegible] ఆయనను అనుకరించిన వారిని చచ్చిన తరువాత కూడ [illegible] అనికొందరు

*　*　*　*

ఈసమయములో ఎన్ని ముచ్చటలు [illegible] వింటున్నాము కొన్నింటిలో ఏది నిజమో ఏది అబద్ధమో ఎవరికెరుక! ఎవరిమనస్సుకు ఏమతము నచ్చితే వారు ఆ మతమును అవలంబించు ధర్మము [illegible] హిందూ ధర్మావలంబకులైతే [illegible] మంచిదికాదు ఇట్టివారు హిందువులుగా [illegible] బాగు

రెడ్డి సోదరులకొక విజ్ఞప్తి

శ్రీ శేషాద్రిరమణ కవులు

నిజాము రాష్ట్రమునందు రెడ్డిజాతి మంచిస్థితిలో నున్నారని చెప్పవచ్చును. రెడ్డివారిలో కవులు విద్యాధికులు పండితులు న్యాయవాదులు త్యాగమూర్తులు పలువురుగలరు. వీరందరి త్యాగఫలితముగ హైదరాబాదులో రెడ్డిబోర్డింగు మందిరము స్థాపింపబడుటయు నీ సంఘము పక్షమునుండి గోలకొండ పత్రిక వెలువడుటయు మనమెఱిగిన సంగతియే. ఇపుడు హైదరాబాదు రెడ్డిబోర్డింగులో గ్రంథాలయ భవనమొకటి కట్టబడుచున్నది. అజంటాలోని గుహాలయముల విన్యాసము ననుసరించి సభాభవనము గవాక్షముల ద్వార శాతల స్తంభములు ఏర్పరుపబడి యీ భారతీ మందిరము కొలది కాలములో సర్వతోముఖముగా కానున్నది. ఇంత దివ్య గ్రంథాలయమందిరము ఆంధ్రదేశములో లేదను నాక్షేపము ఆంధ్రోద్ధారకులు లోకమాన్యులు వారెన్నో పూర్వదినములు పరిశీలించుచున్నవి.

ఆంధ్రభారతి కీర్తి దిగ్దిగంతములు ప్రసరించి రెడ్డిరాజులచే సారస్వతోపాసనము జేయించు త్యాగమూర్తులగు రెడ్డివారెంతయుం బ్రశంసాపాత్రులు. కాని రెడ్డి గ్రంథాలయ భవనమును బ్రకాశింపజేయవలసిన రెడ్డిసోదరుల కర్తవ్యమునుగూర్చి తెలుప వలసియున్నది. బోర్డింగులోని గ్రంథాలయము నందొక భాగము రెడ్డిరాజుల పూర్వ ప్రశస్తి తెలుపు ప్రదర్శనశాలగా నుంచుట చాల యవసరము. గద్వాల వనపర్తి లోనగు రాజ్యనగరములలోని దుర్గముల పటములు, శిథిల చిత్రములు, రెడ్డిరాజుల శాసనముల ప్రతిబింబములు, రెడ్డికవులు వ్రాసిన గ్రంథరాజముల ప్రథమ ప్రతులు గ్రంథనిలయమునం దర్పణముల నుంచవలెను. పూర్వులగు రెడ్డిరాజులుపయోగించిన ఖడ్గములు కవచములు బల్లెములు, కత్తులు, కటారులు, ఈ మొదలగు యుద్ధసాధనములు తుప్పుపట్టి పోవుచున్నవి. ఇప్పటివారు వానిని నుపయోగింప నేరక మూలల బడవేసి ఇప్పుడు వానిని పనికిమాలినవిగా భావించి మూలలందు పారవేసిన ఆయుధములు అన్నియు నొకకాలము ఆంధ్రజాతియొక్క గౌరవమును జాతియొక్క నాగరికతను చాటినవి. దేశచరిత్రకును ఆంధ్రుల నాగరికతకు నాయుధములకు అవినాభావ సంబంధము గలదు. ఇట్టి నానాయుధములను రెడ్డిగ్రంథాలయ భవనములోని ప్రదర్శనశాలలో చేర్చుట యుక్తము. రెడిపట్టాభిషేకములందును నాకాన్య రెడ్డి గృహస్థుల గృహములందును యుద్ధరంగములలో రెడ్డివీరులు ధరించిన కవచములు, శిరస్త్రాణములు (ఇనుప టోపీలు) మనము చూచియున్నారము. ఇట్టివి గద్వాల సంస్థానములో నెన్నియో గలవు. ఇట్టి యుద్ధోపకరణములను రక్షించి కొనితెచ్చి ప్రదర్శనశాలలో నిలిపి భద్రపరచవలెను. ముఖ్యముగా కొలనుపాక, వనపర్తి, గద్వాల, ఆత్మకూరులోని సంస్థానములలో గల తాళపత్ర గ్రంథములు [illegible]

కొలది గలవు. వానికి పరిరక్షణ లేక పోవుచు చెదలు పట్టి క్రమముగా నశించుచున్నవి. ఆయా సంస్థానాధీశ్వరులు ప్రాతప్రతులవిచ్చి వెని ప్రదర్శనశాలలో చేర్పించినను లేదా అమూల్యములగు గ్రంథముల పట్టికనైన సమకూర్చి పంపుదురేని ఇక రెడ్డియువకులు స్వయముగా క్రమమెనసి చేయందగుపని ఇట్టి లోకోపకారముగ జాతి పాటుపడి జాతీయచరిత్ర చిహ్నములు సేకరింపగలిగినచో ఆంధ్రదేశ చరిత్రము సమగ్రముగా స్పష్టముగా అచిరకాలమున బ్రచురింప వీలుచిక్కును. రెడ్డి బోర్డింగులో ఇప్పటికే కొన్ని ప్రాచీనవస్తువులు తాళపత్ర గ్రంథములు సమకూర్పబడినవి. ఇంకను సమకూర్పబడగలవు. శాలకు అర్హమువారు గ్రంథాలయ భవనమున కొంతభాగము రెడ్డివారికే వారి జాతీయతకు సంబంధించిన చిత్రవస్తు ప్రదర్శనశాలగ విడిచి పెట్టి ప్రాచీనాస్త్ర రాజితో నాభాగము నలంకరించుట యుక్తము. రెడ్డివారికి వారిచరిత్రమునకు వారి నాగరికతకు, ప్రాభవమునకు అద్దమ్ములగు చారిత్రిక చిహ్నములతో రెడ్డి బోర్డింగు గ్రంథనిలయము అలంకరింపబడు వరకు రెడ్డియువకులు తీవ్రకృషి చేయుట అవసరమని గాఢముగ విన్నవించుచున్నారము.

సుఖసంకట వ్యాధులు

హిందూ దేశమునందు ప్రతిమనుజుడు సుఖవ్యాధులచే బాధపడుచున్నట్లు లెక్కలవలన తెలియుచున్నది. దీనికి దివ్యౌషధము "గాంగ్లెక్" అని ధృవపరుపబడినది.

సకలరోగములు మేహరోగములు సకల విధమైన మూత్రవ్యాధులు "గాంగ్లెట్" కుదుర్చునని ప్రపంచములోని వైద్యులందరిచే నిర్ణయింపబడినది. విలువగల ఇదియే మేలయిన ఔషధము.

అన్నిచోట్ల దొరుకును ఈ చే ఏజెంట్లవద్ద లభించును. జె పాట్లు అండుకో మ్యానుఫ్యాక్చరింగు కెమిస్టు సికింద్రాబాదు

జేస్లి అండుకో కెమిస్టు డ్రగ్గిస్టు హైదరాబాదు

కిరాయకివ్వబడును

ఇంపీరియల్ పోస్టు ఆఫీసు లేనులో నున్న ౯౩౭ (A) నంబరు గల గృహము అద్దెకివ్వబడును. పెద్ద కుటుంబముల వారికి తగినది. వివరములకు రెడ్డిబోర్డింగు సెక్రెటరీకి వ్రాసికొనుడు.

యునానీశరీరారోగ్యసంజీవి.

డా॥ యమ. అబీద్ మీర్జా సాహెబ్ వారిచే వల్ల కనిపెట్టబడినది

సర్వకాలముల యందును, సర్వవయస్సులవారికి ఉపయోగించదగిన లేహ్యము

ఇది రక్తమును శుద్ధిపరచును క్రొత్త రక్తమును పుట్టించును ఉత్సాహమును గలిగించును బాగుగాను ఆకలి పుట్టించి కొంతశక్తి చేయును అతిసార వైత్య రోగములను, సర్వ మేహములను సెగ, సమస్త దుర్గుణములు రసపటు వీర్యనష్టము వలన కలుగు సర్వ వ్యాధులను, క్షయ శ్వాస శ్లేష్మ, రోగములను మరి విధముల మూలవ్యాధి రోగములను నశింపజేయును. స్త్రీల కులాసాగా కాలవిరోచనము చేయించును. స్త్రీల శ్వేత రక్తకుసుమ ప్రదర నోగములకు పరబహిష్టు దోషములను అన్నితేమగా కుదుర్చును. ఇది మెదడును ననుసరించియుండు సర్వ వ్యాధులను నివారణజేసి జ్ఞాపకశక్తి నేత్రరోగములున్ను బాగుచేయును. యీ లేహ్యము వనమూలికలతో తయారు చేయబడినది. అందులో నేవిధమైన విషగంధము లేదు. ఉన్నట్లు రుజువైన యెడల రు 500 బహుమతి ఇయ్యబడును. ధనికులకు బీదలకు అందరి ఉపయోగార్థము తక్కువ ధరకు ఇయ్యబడుచున్నాము. ఈ లేహ్యము సేవించిన ప్రజలు దీని గుణములు తెలిసికొనిన ఎడల 2 తులముల లేహ్యము 24 తులముల బంగారముతో ఖరీదు చేయగలరని దృఢముగా నమ్మగలరు. ఈ లేహ్యము ప్రతిఒక్కరికి అవశ్యకము. దీనిని దృఢముగా నమ్మవలయును. 24 తులముల లేహ్యము నెల ఖర్చులకు రు 2-8 మూడుడోసులకు సరిపడునట్లు లేహ్యమునకు రు 0 8 0లు మును ముగా పంపవలెను. యేగ్యదీకైనను రోగియొక్క జబ్బు లక్షణముల తెలిపినయెడల రు 1-0-0 లు పంపినచో తగిన ఔషధము పంపబడును.

N B నైజాం రాజ్యములో బ్రిటిషు తపాలా ఆఫీసులున్న గ్రామములకే వి. పి. పార్సెల్సు పంపబడును. ఇక్కడి గ్రామములలో లేని యెడల మనియార్డరుగా రు 2 8-0 ముందుగా పంపువారికి రిజిస్టరు పార్సలుద్వారా మందు పంపగలము.

ఈ ఔషధ ములలోని ఔషధములు అమ్ముటకు ఏజంట్లు కావలెను. కమీషను నిచ్చెదము. వివరములకై ౦-౧-౦ స్టాంపు పంపిన యెడల పూర్తి ప్రాస్పెక్టసు పంపబడును.

యమ్. సులేమాన్ బేగ్ ప్రొప్రయిటరు
యూనాని ఆయుర్వేద వైద్యశాల
ఏలూరుపురము గోదావరి జిల్లా అని వ్రాయవలెను

దేశబంధు

ఇదియొక మాసపత్రిక. ఇందు చదువరుల కానందము గూర్చు కథలును, నిజాంరాష్ట్రాంధ్ర దేశమునకు సంబంధించిన చరిత్రలు, కవి జీవితములు, అముద్రిత శాసనములు మొదలగు విషయములే కాక చక్కగా నొక్క సంవత్సరములో గీర్వాణ భాషయందు పాండిత్యము సంపాదించుటకు సంస్కృత పాఠములు నున్నవి. సంవత్సర చందా రూ 3

దేశబంధు పత్రిక
[illegible]

విడిలు

తెనుగు సనాతన ధర్మము	వెల	1-0-0
„ సనాతన ధర్మ వీతిక	„	0-1-0
... (... కథలు)	„	1-0-0

ముద్రగు వెంకటరమణయ్య,


... (నిజాం)

ప్రభుత్వావసరములు పూర్తిజేయును.

ప్రపంచము నందన్ని సంస్థలును డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లను ఉపయోగించును. జమైకాలోని కింగ్స్టనునందును, బొంబాయినందును, దక్షిణాఫ్రికాలోని కేపుటౌననందును, తపాల శాఖ వారును ఆస్ట్రేలియా యందలి ఇతర ప్రభుత్వ శాఖలును, ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువయే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారి యని మీకే తేటపడును. అందుచేతను ఇతర రకముల బండ్లకన్న డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైన పనియును, తక్కువైన వ్యయముకే నిచ్చును, ఏల చెప్పెదరు

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలియగోరువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును



Meets Government Specifications

Hundreds of public institutions throughout the world employ Dodge Brothers Commercial Cars. The Post Offices at Kingston Jamaica at Bombay India at Cape town South Africa and several government departments in Australia—to mention only a few.

Deep heavy channel frames reinforced all-vanadium springs, ample body dimensions the prodigal use of fine alloy steels and drop forgings—all tell a story of exceptional efficiency. All tell why Dodge Brothers Commercial Cars render better and more economical service than most light trucks of much larger *rated* capacity

Dodge Brothers Screen Commercial Car -

Dodge Brothers Touring Car - - -

Graham Brothers 1 Ton Chassis - - - -

Graham Brothers $1\frac{1}{2}$ Ton Chassis - -

Delivered

బొంబాయి సైకలు ఏజెన్సీ

అండు మోటారు లిమిటెడ్.

౫౨, ౧౭౩, జేమ్సుస్ట్రీటు,
సికింద్రాబాదు (దక్కన్)

టెలిగ్రాం — మోటర్ స్టర్సు టెలిఫోను నం ౨

DODGE BROTHERS COMMERCIAL CARS

REG No N 45 REG No M. 2185

గోలకొండ పత్రిక
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కన్
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధ సంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౬

STAMP

Printed and Published by S. Prathapa Reddy at the Golkonda Press, Troop Bazar, Hyd...